క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

మాడ్గుల: మండల పరిధిలోని నాగిళ్లలో జంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం గ్రామ సర్పంచ్ రమేష్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జంగమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. నాయకులు.. నాగిళ్ల మహేష్, వార్డు సభ్యులు పులికంటి మహేష్, రమేష్, చంద్రయ్య, తిరుపతయ్య, లాలయ్య, కిట్టు, అశోక్‌గౌడ్, పెద్దయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

నూతన నియామకం



నియామకపత్రం అందుకుంటున్న చిత్తారి

అబ్దుల్లాపూర్‌మెట్: కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడిగా కవాడిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ఇరుగు చిత్తారి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు బర్రె రాజ్‌కుమార్ జారీచేసిన నియామక ఉత్తర్వులను ఆయన చేతుల మీదుగా సోమవారం చిత్తారికి అందజేశారు. చిత్తారి మాట్లాడుతూ.. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని పార్టీ కోసం పనిచేస్తున్న తనను పార్టీ గుర్తించి మండల ఎస్సీసెల్ అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గల ఎస్సీలందరినీ ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపీపీ బుర్ర రేఖా, జెడ్పీటీసీ దాసుగౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కొండల్‌రెడ్డి, బాబు, రాముయాదవ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

బీజేపీ కల్వకుర్తి అభ్యర్థి ఆచారి



నల్లవారిపల్లిలో పర్యటిస్తున్న ఆచారి

ఆమనగల్లు: కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను నమ్మి మోసపోవద్దని బీజేపీ కల్వకుర్తి అభ్యర్థి ఆచారి ఓటర్లను కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం అవురుపల్లి, నల్లవారిపల్లి, చంద్రాయణపల్లిలో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆచారి మాట్లాడుతూ.. పేదల కష్టాలు తెలిసిన తాను పేదల అభివృద్ధి కోసం , వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని చెప్పారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలపై తాను రాజీలేని పోరాటం చేశానని చెప్పారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని వివరించారు. మండల పరిధిలోని గుడితండా, దయ్యాలబోడు తండాకు చెందిన పలువురు యువకులు ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు కవలపిల్లలు

బీజేపీ అభ్యర్థి దయానంద్‌గౌడ్



ప్రచారంలో భాగంగా చాయ్ అమ్ముతున్న దయానంద్‌గౌడ్

ఇబ్రహీంపట్నం: బీజేపీ అభ్యర్థి నోమల దయానంద్‌గౌడ్ ఇబ్రహీంపట్నంలో సోమవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు కవలపిల్లలని వీరు రాష్ట్రానికి పట్టిన అరిష్టమని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశాయో చెప్పాలన్నారు. దేశానికి, రాష్ట్రానికి బీజేపీయే శ్రీరామరక్ష అని అన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, ప్రతాప్, నర్సింహారెడ్డి, బూడిద నర్సింహారెడ్డి, అంజయ్యయాదవ్, భాస్కర్, నాయిని సత్యనారాయణ, జక్క రవీందర్‌రెడ్డి, నిట్టు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజారుల్లో కూరగాయల ధరలు.. (కిలో రూపాయల్లో) టమాట 25, వంకాయ 13, బెండ 28, పచ్చి మిర్చి 35, కాకర 16, బీర 23, క్యాబేజి 13, ఫ్రెంచిబీన్స్ 60, క్యారెట్ 37, దొండ 13, చిక్కుడు 28–45, గోకర 28, బీట్‌రూట్ 25, క్యాప్సికం 35, ఆలు 21, దోస 18, సొర 7, పొట్ల 11, ఉల్లిగడ్డ 40, చామగడ్డ 35 గమనిక: ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం

కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు: కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన యువకులు



తలకొండపల్లి: సుంకిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్‌లోని ఆయన నివాసంలో సోమవారం మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కసిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కోరారు. తనను గెలిపిస్తే కల్వకుర్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

ప్రభుత్వాలు విఫలం

కడ్తాల్: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి సమక్షంలో చరికొండకి చెందిన ముదిరాజ్ సంఘంతో పాటు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కసిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు అన్ని రంగాల్లో విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌లో చేరడానికి ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. కల్వకుర్తిలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మోత్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, ఎంపీటీసీ రాములుగౌడ్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో హస్తందే హవా..

ప్రజల ఆశీర్వాదంతో కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని టీపీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా కడ్తాల్ మండలంలోని పల్లెచెలకతండా, చరికొండ గ్రామాల్లో గడపగడపకు ప్రచారం చేశారు. ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, ఎంపీటీసీ రాములుగౌడ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, యాదగిరిరెడ్డి, నర్సింహ, బీక్యానాయక్, శేఖర్‌గౌడ్, యాదయ్య, మదు, జహంగీర్‌అలీ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

తలకొండపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఆది, సోమవారాల్లో నియోజకవర్గంలోని తలకొండపల్లి, కల్వకుర్తి, వెల్దండ తదితర మండలాల నుంచి వివిధ పార్టీలకు చెందిన సుమారు 1000 మంది నాయకులు సుంకిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ నారాయణ్‌రెడ్డికి మద్దతు పలికి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని రేవంత్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా సీనియర్ నేతలు వరప్రసాద్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సర్పంచ్ అనురాధ, నరేందర్‌గౌడ్, కొండల్‌యాదవ్, తిరుపతి, సురేష్, విజయ్, రఘు, గోపి, శివ, ప్రశాంత్, తరుణ్, రవి, కృష్ణ, మహేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జూలపల్లిలో ఇంటింటి ప్రచారం

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లిలో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అవురుపల్లిలో..

మాడ్గుల: మండలంలోని అవురుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. హస్తం గుర్తుకు ఓటువేసి కసిరెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, సర్పంచ్ అలివేలుగౌడ్, ఎంపీటీసీ కృష్ణమ్మ, వెంకటయ్యగౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిరండి

తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నంలో మంగళవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలరావాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండూరి వెంకటేశ్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోని స్థలంలో మధ్యాహ్నం 3గంటలకు సభ ప్రారంభం కానుందని ఆయన తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా సోమవారం మండల పరిధిలోని పల్లెచెలకలో స్థానిక నాయకులతో కలిసి వారు ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌లు లోకేశ్, లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, యాదయ్య, ఉప సర్పంచ్ నవీన్, నాయకులు శ్రీను, గోపాల్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

మాడ్గుల: మండలంలోని కుబ్యతండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.ఆ పార్టీ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు.. కేశ్యనాయక్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌కు చెందిన దాదాపు 50 మంది నాయకులు సోమవారం మంచిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బాబు, కౌన్సిలర్ మహేందర్, శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు నారయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఓటర్లను కోరారు. సోమవారం పురపాలక సంఘం పరిధిలోని రాగన్నగూడ లక్ష్మీ మెగా టౌన్‌షిప్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే 30వ తేదీన నిర్వహించనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. మంచిరెడ్డితోనే ఇబ్రహీంపట్నం అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యంరెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, అశోక్, బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

మంచాల: బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకుపోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసే పార్టీ బీఆర్‌ఎస్ పార్టీ అన్నారు. కారు గుర్తుకు ఓటువేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, ఎంపీపీ నర్మద, మార్కెట్‌కమిటీ చైర్మన్ చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు రవి, చక్రపాణి, హన్మంత్, నాగరాజ్‌గౌడ్, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

సీపీఎం నేతల ప్రచారం



కొంగరకలాన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: సీపీఎం పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని ఆ పార్టీ ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గ సభ్యులు బుగ్గరాములు కోరారు. సోమవారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని ఆదిబట్ల, కొంగరకలాన్, ఎంపీపటేల్‌గూడ, బొంగుళూర్, మంగళ్‌పల్లిలో ఆయన సమక్షంలో ప్రచారం నిర్వహించారు. బుగ్గరాములు మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు తప్ప ప్రజలకు రాజకీయ పార్టీలు గుర్తుకు రావన్నారు. నిరంతరం ప్రజల సమస్యల కోసం ఉండే పార్టీ సీపీఎం మాత్రమేనని తెలిపారు. కరోనా లాంటి విపత్కర సమయంలో ప్రజలకు సీపీఎం పార్టీ అండగా నిలిచిందన్నారు. సీపీఎం పార్టీ అభ్యర్థి యాదయ్యను గెలిపించాలంటే సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు.. నర్సింహ, కతాల్, పెంటయ్య, పీఎన్‌ఎం నాయకులు గణేశ్, చరణ్, శ్రీకాంత్, మహేందర్, శారద, ధనేశ్వర్, శ్రీదర్, శ్రీను, అశ్విని, సంతోష, శివాని, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురికావద్దు

యాచారం: ఓటర్లు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రలోభాలకు గురికావద్దని.. పేదల పక్షాన పోరాడే సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.భూపాల్ పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో సోమవారం సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సీపీఎం పేదల పక్షాన అనేక పోరాటాలు చేసిందని అన్నారు. నిరుపేదలకు భూమి కోసం, మైనింగ్ జోన్, ఫార్మాసిటీ రద్దు కోసం అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ఎన్నికల్లో సీపీఎం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, మండల కమిటీ సభ్యులు బ్రహ్మయ్య, జంగయ్య, జగన్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ఒకటి, పట్నంలో నాలుగు

నామినేషన్ల తిరస్కరణ



ఇబ్రహీంపట్నం: నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించి 39 మంది అభ్యర్థులు 58 సెట్ల నామినేషన్లు వేయగా అందులో నాలుగు నామినేషన్లను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో సోమవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. సామేల్ (సీపీఎం), ప్రవీణ్ (జన శంఖారావం పార్టీ), కంబాలపల్లి రవి ప్రసాద్ (ఘన సురక్ష పార్టీ), స్వతంత్ర అభ్యర్థి చింతపల్లి వీరేశ్ వేసిన నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. సరైన సంఖ్యలో ప్రతిపాదకులు లేకపోవడం, ఓటర్ జాబితాలో ప్రతిపాదకుల పేర్లు సరికాకపోవడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని నామినేషన్లు తిరస్కరించినట్లు అనంతరెడ్డి వెల్లడించారు. మిగతా 35 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్లు తెలిపారు. కాగా నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం మధ్యాహ్నం 3గంటల వరకు గడువుంది. ఈ లోపు ఎవరైనా నామినేషన్లు ఉపసంహరించుకుంటే ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల బరిలో ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉంటారో స్పష్టం అవుతుంది.

కల్వకుర్తిలో..

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 27 నామినేషన్లను ఆమోదించినట్లు ఆర్డీఓ శ్రీను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి నుంచి 28 మంది 52 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారన్నారు. ఇందులో ఎర్రం యాదమ్మ నామినేషన్‌ను తిరస్కరించినట్లు తెలిపారు.

సకాలంలో వైద్యం అందక..

- యువకుడి మృతి
- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన



నరేష్ (ఫైల్)

ఇబ్రహీంపట్నం: సకాలంలో వైద్యసేవలందక ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రిలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ మైబెల్లి, స్థానికుల కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నంకు చెందిన నరేష్(35)కు సోమవారం కడుపునొప్పి రావడంతో స్థానిక ప్రభుత్వాస్పత్రికి వెళ్లగా అక్కడ వైద్యులెవరూ అందుబాటులో లేరు. ఆస్పత్రిలోని నర్సు కడుపునొప్పి తగ్గేందుకు ఒక టాబ్లెట్ ఇవ్వడంతో అది వేసుకొని వైద్యం కోసం ఆస్పత్రి ఆవరణలోనే ఉన్నాడు. ఎంతకీ వైద్యులు రాకపోవడంతో తీవ్ర అనారోగ్యానికి గురైన నరేష్ ఆస్పత్రి ఆవరణలోనే ప్రాణం విడిచాడు. సకాలంలో వైద్యం అందకపోవడంతోనే నరేష్ మృతి చెందాడని కుటుంబసభ్యులు, స్థానికులు ఆరోపించారు. ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని.. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రిలో మంగళవారం మధుమేహంపై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీనియర్ డాక్టర్ సందీప్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. డయాబెటిస్‌కి సంబంధించి నిపుణులైన వైద్యులు పరీక్షించి సలహాలు, సూచనలు ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని డయాబెటిస్ రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

కాంగ్రెస్ ఎల్‌బీనగర్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్



పాదయాత్రలో మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం: మూసీనదిపై నిర్లక్ష్యంతో నియోజకవర్గం కంపు కొడుతోందని, కబ్జాదారుల చెరనుంచి విముక్తి కల్పించడానికి కొత్తపేట ప్రజలు పూనుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి మధుయాష్కీగౌడ్ అన్నారు. సోమవారం మధుయాష్కీగౌడ్ కొత్తపేట మారుతీనగర్‌లో హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి మారుతీనగర్ నుంచి స్నేహపురి కాలనీ వరకు పాదయాత్రతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హయత్‌నగర్ గల్లీ నుంచి ఢిల్లీకి ఎదిగిన తాను సాధ్యమైనన్ని నిధులు తీసుకువచ్చి ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని ఆవాసయోగ్యంగా, ఆదర్శ, ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కిశోర్‌గౌడ్, షరీఫ్, టీజేఎస్ నాయకులు పాల్గొన్నారు.

శివసేనారెడ్డి ఆధ్వర్యంలో..

మన్సూరాబాద్ డివిజన్ బాల్‌రెడ్డినగర్‌లో జక్కిడి శివసేనారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు మధుయాష్కీగౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. దేప భాస్కర్‌రెడి, సత్యనారాయణ, రామకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, పృథ్వీరాజ్, సతీష్‌రెడ్డి, స్వామిగౌడ్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో పేదలకు మేలు

కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



యాచారం: ప్రచారరథంపై నుంచి మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: చేతి గుర్తుపై ఓటేసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా గెలిపించండి.. జీవితాంతం మీ సేవకుడిగా పనిచేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ హయాంలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. దళిత, బడుగు, బలహీనవర్గాలు సాగుచేసుకుని జీవనోపాధి పొందేందుకు గాను ఇందిరమ్మ అసైన్డ్ భూములిస్తే కేసీఆర్ సర్కార్ అప్పణంగా లాక్కుంటుందని అన్నారు. దళిత సీఎం, దళితులకు మూడుఎకరాల భూమి, వ్యవసాయ పంటలకు రుణమాఫీ, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు వంటి అనేక హామీలను బీఆర్‌ఎస్ విస్మరించిందని అన్నారు. ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి మాట్లాడుతూ.. మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దుచేస్తామని అన్నారు. తక్కళ్లపల్లి, కొత్తపల్లి, మాల్, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను వారు ప్రారంభించారు. పలు గ్రామాలకు చెందిన 200 మంది నాయకులు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి, ఈసీ శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటేష్, జ్యోతినాయక్, అమృతాసాగర్, యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కవిత, లక్ష్మీపతిగౌడ్, జ్యోతి నాయక్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

మంచాల: కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండలంలోని దాద్‌పల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జయమ్మ, నాయకులు రాంరెడ్డి, సత్తయ్య, చంద్రయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హస్తం గూటికి వరప్రసాద్‌రెడ్డి



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

ఆమనగల్లు: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, బీజేపీ నాయకుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి నివాసంలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో సుంకిరెడ్డి వరప్రసాద్‌తో హస్తం గూటికి చేరారు. ఆయనతో పాటు నియోజకవర్గ పరిధిలోని 500 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, నాయకులు అనిల్‌గౌడ్, రాములు, పవన్‌కుమార్‌రెడ్డి, దళపతిగౌడ్, రమేశ్ నాయక్, యూసుఫ్‌బాబా, బాల్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.